# Meeting of Inter-Ministerial Coordination Group on Neighbouring Countries

April 12, 2022

# పొరుగు దేశాలపై అంతర్-మంత్రిత్వ సమన్వయ బృందం సమావేశం

ఏప్రిల్ 12, 2022

1. కార్యదర్శుల స్థాయి అంతర్-మంత్రిత్వ సమన్వయ బృందం (ఐఎంసిజి) మొట్టమొదటి సమావేశాన్ని విదేశాంగ కార్యదర్శి శ్రీ హర్షవర్ధన్ శ్రింగ్లా నేడు నిర్వహించారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ విజన్‌కు అనుగుణంగా భారత్ యొక్క ‘పొరుగు దేశాలకు తొలి ప్రాధాన్యం (నైబర్‌హుడ్ ఫస్ట్)’ పాలసీ అమలు దిశగా ఉన్నత స్థాయి యంత్రాంగంగా ఐఎంసిజిని ఏర్పాటు చేయడం జరిగింది.

2. హోమ్, వాణిజ్య, ఆర్థిక, మత్స్య మంత్రిత్వ శాఖలు/విభాగాలకు చెందిన సెక్రటరీలు అలాగే రక్షణ, రైల్వేలు, ఆర్థిక వ్యవహారాలు, వినియోగదారుల వ్యవహారాలు, వ్యవసాయం మరియు రైతు సంక్షేమం, సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖలు/విభాగాలు ఇంకా క్యాబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా మండలికి చెందిన ప్రతినిధులతో పాటు సరిహద్దు భద్రతా దళాల అధిపతులు నేడు జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్, భూటాన్, మాల్దీవులు, మయన్మార్, నేపాల్, పాకిస్థాన్ మరియు శ్రీలంక దేశాలతో వాణిజ్యం మరియు పెట్టుబడులు, కనెక్టివిటీ, సరిహద్దు మౌలిక సదుపాయాలు, వలసలు, అభివృద్ధి సహకారం, సరిహద్దు భద్రత తదితర రంగాల్లో భారత్ యొక్క ద్వైపాక్షిక సంబంధాల విషయంలో విభిన్న అంశాలపై కీలకమైన నిర్ణయాలను తీసుకోవడం గురించి సమావేశంలో చర్చించారు.

3. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలోని సంబంధిత జాయింట్ సెక్రటరీల ద్వారా ఏర్పాటు చేయబడిన అంతర్-మంత్రిత్వ జాయింట్ టాస్క్ ఫోర్స్‌లు ఐఎంసిజికి తోడ్పాటునందిస్తున్నాయి. భారత ప్రభుత్వం యొక్క వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు మరియు ఏజెన్సీలతో కూడిన సమన్వయంతో పూర్తిస్థాయి ప్రభుత్వ విధానం ద్వారా భారత్ యొక్క నైబర్‌హుడ్

ఫస్ట్ పాలసీ కింద మరింత కనెక్టివిటీ, పటిష్టమైన అంతర్గత సంబంధాలు మరియు ప్రజా సంబంధాల వంటి ప్రయోజనాలను చేకూర్చేందుకు భారత ప్రభుత్వ ప్రయత్నాలు జరుగుతాయి. ప్రభుత్వాల మధ్య సంస్థాగత సమన్వయాన్ని ఐఎంసీజీ మరింత మెరుగుపరుస్తుంది అలాగే పొరుగు దేశాలతో భారత్ యొక్క సంబంధాలపై ఈ మొత్తం ప్రభుత్వ విధానానికి సమగ్ర దిశానిర్దేశం చేస్తుంది.

**న్యూఢిల్లీ**
**ఏప్రిల్ 12, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.